**Eenadu**

# స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు యథాతథం

ఈనాడు, హైదరాబాద్: స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఇప్పటికే ప్రారంభించిన కంబైండ్ గ్రాడ్యుయేట్ లెవెల్(సీజీఎల్) టైర్-1 పరీక్షలు ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జరుగనున్నాయి. ఆన్‌లైన్ పరీక్షలు ఆగస్టు 27న ప్రారంభం కాగా సెప్టెంబరు 11న ముగియనున్నాయి. దేశవ్యాప్తంగా ఈనెల 2వ తేదీన(శుక్రవారం) కేంద్ర కార్మిక సంఘాల సమ్మె, తెలంగాణ, ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం(ఐఎండి) అంచనా తదితరాలను సమీక్షించిన కమిషన్ పరీక్షల షెడ్యూల్‌లో ఎటువంటి మార్పు లేదని స్పష్టంచేసింది. ముందుగా ప్రకటించిన ప్రకారమే పరీక్షలు జరుగుతాయని తెలిపింది. శుక్రవారం తెలంగాణలో 13 కేంద్రాలు, ఏపీలో 19 కేంద్రాల్లో పరీక్షలను ముందుగా నిర్ణయించినట్లు మూడు బ్యాచ్‌ల్లో నిర్వహిస్తారు. మరిన్ని వివరాలకు కమిషన్ దక్షిణ ప్రాంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాలు 044-28251139 లేదా 94451 95946కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది.